క్లుప్తంగా

అవార్డు గ్రహీతకు సన్మానం


భారతిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

చౌడేపల్లి: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని రాయలసీమ జోన్‌లో ఈనెల 5న వైఎస్సార్ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు పొందిన చౌడేపల్లె ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు భారతిను శుక్రవారం సన్మానించారు. అలాగే తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి కూడా ఆమెను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగరాజ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

సోమల: పాఠశాలల్లో జరుగుతున్న రెండవ విడత నాడు-నేడు పనులకు సంబంధించిన రికార్డులు సక్రమంగా నమోదు చేయాలని జిల్లా ఏఎల్‌ఎస్‌ఓ అజయ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం చిన్న సోమలలో నాడు నేడు పనులను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేవని హెచ్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఈఓ 2 శివరత్నమ్మ, సీఆర్పీ అరుణ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మణికంఠ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లకు వంటసామగ్రి వితరణ


సీతారామయ్యతో అంగన్‌వాడీ సిబ్బంది

పలమనేరు: మండలంలోని ఐదు అంగన్‌వాడీ సెంటర్లకు రూ.20వేల విలువైన వంటసామగ్రి, పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు మొదలైన వాటిని పట్టణానికి చెందిన శ్రీపురం సీతారామయ్య శుక్రవారం వితరణ చేశారు. సర్పంచ్ మునస్వామి సమక్షంలో ఆయన అందజేశారు. సీడీపీఓ ఇందిరా ప్రియదర్శిని, సూపర్‌వైజర్ నజ్మా, అంగన్‌వాడీ వర్కర్లు ప్రభావతి, సుకన్య, రెడ్డిరాణి, రాధ, శ్యామల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

పలమనేరు: పలమనేరు సెబ్ పరిధిలోని కురపల్లె క్రాస్ వద్ద అక్రమంగా మద్యం తరలిస్తున్న గంగవరం మండలం మారేడుపల్లెకు చెందిన శ్రీరాములు(42)ను అరెస్ట్ చేసి అతని నుంచి 96 టెట్రా ప్యాకెట్లును సీజ్‌చేసినట్టు డీటీఎఫ్ ఎస్ఐ మాధవస్వామి శుక్రవారం తెలిపారు. ఎస్ఐ మస్తాన్‌వలి, శ్రీనాథ్ రెడ్డి, గౌతమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్నకు ఘన నివాళి



సోమల: వడ్డే ఓబన్న వర్ధంతిని శుక్రవారం సోమలలో ఇరికిపెంట ఎంపీటీసీ సభ్యుడు వేముల హరినాథ్ ఆధ్వర్యంలో వడ్డెర కులస్తులు నిర్వహించారు. ఓబన్న చిత్రపటానికి పూలమాలలు చేసి ఘన నివాళులు అర్పించారు. వడ్డెరలకు ఆయన చేసిన సేవలను స్మరించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నడిగడ్డ వెంకటరమణ, సురేంద్ర, విజయ్‌కుమార్, దొరబాబు, మనోహర, చిన్నరెడ్డెప్ప, వైఎస్సార్ సీపీ నేతలు నాగభూషణం రెడ్డి, పీఎల్‌ఆర్ రాజారెడ్డి పాల్గొన్నారు.

కొండచిలువ ప్రత్యక్షం


పలమనేరు: పట్టణంలోని గంటావూరులో పది అడుగుల కొండచిలువ జనావాసాల్లోకి రావడంతో స్థానికులు హడలిపోయారు. ఎట్టకేలకు దానిని పట్టి స్థానిక అటవీశాఖ సిబ్బందికి అప్పగించడంతో వారు దానిని సమీపంలోని కౌండిన్య అభయారణ్యంలోకి వదిలేశారు.

సర్టిఫికెట్ల పంపిణీ


సర్టిఫికెట్లు అందుకున్న వారితో అధ్యాపకులు

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా స్కిల్‌హబ్‌లో శిక్షణ పొందిన పలువురికి సర్టిఫికెట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ వెంకటేశులు మాట్లాడుతూ, అసోసియేట్ డాటా ఎంట్రీ ఆపరేటర్, బ్యూటీషియన్ కోర్సులో ఇదివరకే శిక్షణ పొందిన వారికి పలు ప్రైవేటు కంపెనీల్లో ప్రభుత్వం అవకాశం కల్పించిందని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ విజయశేఖరం, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు సోమల విద్యార్థి



సోమల: రాష్ట్ర స్థాయి అండర్-19 త్రోబాల్ పోటీలకు సోమల విద్యార్థి ఎంపికయ్యాడు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎంపికల్లో భాగంగా శుక్రవారం తిరుపతిలో నిర్వహించిన అండర్-19 పోటీలలో స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి అజయ్ కుమార్ ప్రతిభ చాటి ఎంపికయ్యాడని హెచ్‌ఎం తుంగా నాగరాజ తెలిపారు. త్వరలో కర్నూలు జిల్లా నంద్యాలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో అతడు పాల్గొంటాడని ఫిజికల్ డైరెక్టర్ కరుణానిధి తెలిపారు.

వైద్య పరీక్షలతో ఆరోగ్యానికి రక్ష

- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు విశేష స్పందన
- రోగులను పరీక్షించిన వైద్య నిపుణులు, మందుల పంపిణీ
- అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం పెద్దాస్పత్రులకు రెఫర్



పెద్దపంజాణి : రోగిని పరీక్షిస్తున్న వైద్యాధికారి మురళీకృష్ణ, వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలు

పుంగనూరు: ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలనే సదాశయంతో ప్రభుత్వం శ్రీకారం చుట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి అన్నిచోట్లా అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రజల ముంగిటకే వైద్యసేవలు అందిస్తుండడంతో సద్వినియోగం చేసుకుంటున్నారు. శుక్రవారం మండలంలోని ఎర్రగుంట్లపల్లెలో మెడికలాఫీసర్ డాక్టర్ సల్మా ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్యులు తేజ, కిరణ్మయి, సృజన, మధుమోహన్, కిషోర్‌కుమార్, నవీన్‌కుమార్ బృందం మొత్తం 202 మందికి వైద్య పరీక్షలు చేసింది. మధుమేహం, రక్తపోటుతో 73 మంది బాధపడుతున్నట్టు వైద్యులు గుర్తించారు. అలాగే కంటి జబ్బులు, మహిళల రుతుస్రావ సమస్యలు కలిగిన ఏడుగురిని, వివిధ రుగ్మతలతో బాధపడుతున్న 11 మంది చిన్నారులకు మెరుగైన వైద్యం కోసం మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటి వరకు 1476 మందికి చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఎంపీడీఓ నారాయణ, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ చెంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దేశిడొడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, పార్టీ నాయకులు సురేంద్రరెడ్డి, రామకృష్ణారెడ్డి, రమణ, వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆవులపల్లెలో 310 మందికి వైద్య పరీక్షలు

సోమల: మండలంలోని ఆవులపల్లె ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పెద్ద ఉప్పరపల్లె వైద్యాధికారులు డాక్టర్ బాలాజి, సోనియా, సదుం వైద్యాధికారి నరసింహులు, సోమల వైద్యాధికారి జయసింహ 310 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే 15 మందిని ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేసినట్లు తెలిపారు.తొలుత శిబిరాన్ని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గంగాధరం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ కోదండరాజు, ఎంపీటీసీ సభ్యురాలు అపరాజిత, వైస్ ఎంపీపీ ప్రభాకర, ఎంపీడీఓ నాగరాజ, ఎంఎల్‌హెచ్‌పీ ఆదిలక్ష్మి, ఈఓపీఆర్డీ లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి మణికుమార్, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు తదితరులు పాల్గొన్నారు.

ఊటువారిపల్లెలో 311 మందికి..

సదుం: మండలంలోని ఊటువారిపల్లెలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 311మందికి మెడికలాఫీసర్ డాక్టర్ గిరీష, జనరల్ సర్జన్ సోమేశ్వరరెడ్డి, పీహెచ్‌సీ డాక్టర్ చరణ్, డెర్మటాలజిస్ట్, దేశప్రియ, ఆప్తమాలజిస్ట్ పెంచలయ్య తదితరులు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప ప్రారంభించి మాట్లాడారు. సర్పంచులు శ్రీనివాసులరెడ్డి, రెడ్డెమ్మ, స్పెషలాఫీసర్ దామోదర్, ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు స్వరూప, నాయకులు రెడ్డెప్పరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, సీతాపతి పాల్గొన్నారు.

మోటుమల్లెలలో 325 మందికి..

రొంపిచెర్ల: మండలంలోని మోటుమల్లెల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 325 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేసినట్లు రొంపిచెర్ల పీహెచ్‌సీ డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ తెలిపారు. అలాగే, 11మందిని పెద్దాస్పత్రులకు రెఫర్ చేసినట్లు డాక్టర్ చెప్పారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, డాక్టర్ రిజ్వాన్, ఎంపీడీఓ రాజేంద్ర, ఎంఈఓలు ఇందిర, శ్రీనివాసులు, సర్పంచులు జీవలత, ప్రసాద్‌నాయుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు హరినాథ రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కల్లూరులో 213 మందికి..

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మెడికలాఫీసర్ డాక్టర్ జానకీరావు 213మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ షుకూర్, ఎంపీటీసీలు రెడ్డి అహమ్మద్, మంజుల, ప్రసాద్, గోవిందరెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ సి.నాదమునిరెడ్డి, స్వచ్ఛ భారత్ డైరెక్టర్ రెడ్డి ప్రకాష్, నాగరాజ ప్రసాద్ పాల్గొన్నారు.

పలమనేరు నియోజకవర్గం

258మందికి వైద్య పరీక్షలు

పలమనేరు: మండలంలోని కూర్మాయిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 258మందికి వైద్య పరీక్షలు చేశారు. వీరిలో ఎనిమిది మందిని ఆరోగ్యశ్రీ కింద పెద్దాస్పత్రులకు రెఫర్ చేసినట్లు మండల వైద్యాధికారి అనూహ్య తెలిపారు. అలాగే 92 మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. వైద్యులు సూర్య, నాగరాజ్, సరోజిని, ప్రశాంతి, వైద్య సిబ్బంది సేవలు అందించారు. సర్పంచ్ చెంగమ్మ, ఎంపీడీఓ విద్యాసాగర్, పార్టీ మండల కన్వీనర్ బాలాజీనాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంగనాథం, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, ఆశా వర్కర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


రొంపిచెర్ల :రోగులకు ఉచిత మందులను పంపిణీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

కలగటూరులో 65మందికి కంటి వైద్య పరీక్షలు

గంగవరం: మండలంలోని కలగటూరులో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మొత్తం 258 ఓపీలు నమోదవగా, 65మందికి కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి శ్రీనివాసులు, ఎంపీపీ వెంకటరమణ, ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ భారతి పాల్గొన్నారు.

శ్రీరామాపురంలో 290 మందికి..

పెద్దపంజాణి: మండలంలోని శ్రీరామాపురం జెడ్పీ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 290 మందికి వైద్యాధికారులు అర్జున్ కుమార్, జయకుమారి సిన్హా, మురళీకృష్ణ, మౌనిక వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప ప్రారంభించి మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించారు. ఎంపీటీసీ గురుమూర్తి, ఎంపీడీఓ అబ్దుల్ రహీం, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ శంకరప్ప, ఏపీఎం క్రిష్ణప్ప, ఎంఆర్‌సీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


రొంపిచెర్ల : మోటుమల్లెలలో కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు


పలమనేరు : కూర్మాయిలో కంటి పరీక్షలు చేస్తున్న నిపుణురాలు

నెల్లిపట్లలో..

బైరెడ్డిపల్లె: మండలంలోని నెల్లిపట్లలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యాధికారి విజయ్‌చంద్ర రోగులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. ఎంపీడీఓ రాజేంద్రబాలాజీ, వైస్ ఎంపీపీ రూప, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రతి ఇంటికీ వైద్యం


కుప్పం: వైద్య శిబిరంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్

కుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రతి ఇంటికీ వైద్యం అందుతుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 7, 8 వార్డుల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటి వరకు దేశంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా ఇళ్ల ముంగిటకే వైద్యసేవలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.


గుడుపల్లె: చీకటిపల్లెలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

చీకటిపల్లెలో 268మందికి వైద్య పరీక్షలు

గుడుపల్లె: మండలంలోని చీకటిపల్లెలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పీహెచ్‌సీ వైద్యులు యశ్వంత్ రెడ్డి, డిల్‌ఫిన్, కుప్పం ఏరియా ఆస్పత్రి వైద్యులు మొత్తం 268 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహారం స్టాళ్లను ఏర్పాటు చేసి తీసుకోవాల్సిన ఆహారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. శిబిరాన్ని ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు క్రిష్ణమూర్తి ప్రారంభించారు. సర్పంచ్ నారాయణ గోపి, ఎంపీడీఓ తాజ్ మస్రూర్, ఈఓపీఆర్‌డీ శంకర్, పార్టీ నాయకుడు మంజునాథ్ పాల్గొన్నారు.





పుంగనూరు: ఎర్రగుంట్లపల్లెలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న డాక్టర్ సల్మా, చిత్రంలో ఎంపీపీ, పార్టీ నాయకులు, బైరెడ్డిపల్లె: నెల్లిపట్లలో వైద్యులు, వైద్య సిబ్బంది, సదుం: రోగులను పరీక్షిస్తున్న వైద్యులు, గంగవరం : కలగటూరులో..

చిన్నారులకు అన్నప్రాసన

పుంగనూరు: పట్టణంలోని కోనేటిపాళ్యం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం కౌన్సిలర్ పూలత్యాగరాజు ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గర్భవతులు, బాలింతలకు వైఎస్సార్ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు అన్నప్రాసన చేయడం, గర్భవతులకు సీమంతం కార్యక్రమాలతో నూతన ఒరవడికి నాంది పలికిందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న కౌన్సిలర్ త్యాగరాజు, సిబ్బంది

'అసత్య ప్రేలాపనలు చేయొద్దు అమరా!'

- మాజీ మంత్రి అమరనాథరెడ్డి వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ నాయకుల మండిపాటు

గంగవరం: గతంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా గెలుపొంది ఆ తర్వాత పార్టీ ఫిరాయించి మంత్రిగా పనిచేసిన అమరనాథరెడ్డి గంగవరం మండలం అభివృద్ధి గురించిగానీ, ప్రజల బాగోగుల గురించిగానీ పట్టించుకున్న పాపానపోలేదని, ప్రజలను వంచించిన చరిత్ర మీదని వైఎస్సార్ సీపీ నాయకులు మండిపడ్డారు. గురువారం మండలంలోని గండ్రాజుపల్లో సచివాలయ పరిధిలోని గ్రామాల్లో పర్యటించిన మాజీ మంత్రి అమరనాథరెడ్డి ప్రభుత్వం, ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలను శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఖండించారు. పలమనేరుకు పదేళ్లు ఎమ్మెల్యేగా, పార్టీ ఫిరాయించి రెండేళ్లకు పైగా మంత్రిగా పనిచేసినా స్వలాభం చూసుకోవడం చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించి, బినామీలతో దోచుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేగా పదేళ్లలో చేయని అభివృద్ధిని ఈ నాలుగున్నరేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అసత్య ప్రేలాపనలు చేయడం మానుకోకపోతే శాశ్వత రాజకీయ సన్యాసం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఎంపీపీ వెంకటరమణ, నాయకులు చంద్రప్ప, రాధాక్రిష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

భూ సమస్యలపై సర్వే

వి.కోట: మండలంలోని చింతమాకులపల్లె పంచాయతీ పసలమంద గ్రామ రైతులకు సంబంధించిన భూమి, సర్వే నంబర్ 98లో దాదాపు వందేళ్లుగా సాగు చేస్తున్నారు. అయితే ఆ భూములు వాగుగా చూపుతుండడంతో గ్రామస్తులు ఎంపీపీ యువరాజు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో శుక్రవారం ఆ భూములను రెవెన్యూ అధికారులతో సర్వే చేయించారు. దాదాపు 16.82 ఎకరాలసాగు భూమి పాత రికార్డుల్లోనూ వాగుభూములుగానే చూపుతున్నట్లు తేల్చారు. ఎంపీపీ మాట్లాడుతూ, సమస్యను జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ, జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ చిట్టిబాబు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.


భూములను పరిశీలిస్తున్న ఎంపీపీ, తహసీల్దార్

నాణ్యతాప్రమాణాలతో పనులను పూర్తిచేయండి

చౌడేపల్లి: నాణ్యతాప్రమాణాలను పాటించి సకాలంలో అభివృద్ధి పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను బోయకొండ ఆలయ ఈఓ చంద్రమౌళి ఆదేశించారు. శుక్రవారం బోయకొండ ఆలయం వద్ద పార్కింగ్, ఇతర నిర్మాణ పనులను వైస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డితో కలిసి పరిశీలించారు. దసరా మహోత్సవాలకు కల్పించాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. దసరా ప్రారంభంనుంచి చివరి రోజు వరకు భక్తులకు ఉచిత అన్నప్రసాదం పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో నేతలు సోమల మల్లికార్జునరెడ్డి, సురేంద్ర రెడ్డి తదితరులున్నారు.


పనులను పరిశీలిస్తున్నచంద్రమౌళి, పెద్దిరెడ్డి

అడుసుపల్లెలో పశువైద్య శిబిరం


అడుసుపల్లెలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరం

సోమల: మండలంలోని అడుసుపల్లెలో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. 85 పశువులకు పిడుదల నిర్మూలన మందులు పిచికారీ చేశారు.21 పశువులకు గర్భకోశ వ్యాధికి చికిత్స చేశారు. 55 దూడలకు నట్టల నివారణకు మందులను తాపించారు. వ్యాధిగ్రస్త పశువుల నుంచి నమూనాలు సేకరించి పుంగనూరు ల్యాబ్‌కు పంపినట్లు ఏడీఏ శ్రీనివాసులు నాయుడు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు మృణాళిని, చందనప్రియ పాల్గొన్నారు.

నేడు డివిజన్ స్థాయి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

పలమనేరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివార డివిజన్ స్థాయి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించనున్నట్టు పలమనేరు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. అనారోగ్య సమస్యలపై ఇప్పటికే నమోదు చేసుకున్న రోగులు, కొత్త రోగులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అర్హతే ప్రామాణికంగా లబ్ధి


ఓగు హైస్కూలు హెచ్‌ఎం ఉద్యోగ విరమణ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్

వి.కోట: అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అధికారులు చేరవేసినప్పుడే నిజమైన అభివృద్ధి కనబడుతుందని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని ఓగు గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు, మూవ్‌మెంట్ రిజిస్టర్, 'స్పందన' వినతులు మొదలైన వాటిని పరిశీలించి ఉద్యోగులతో మాట్లాడారు. ప్రజల నుంచి సచివాలయంలో అందే వినతుల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని, ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని వారిని ఆదేశించారు. అనంతరం ఓగు జెడ్పీ హైస్కూలు హెచ్‌ఎం గోపాల్ రెడ్డి ఉద్యోగ విరమణ, వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపాల్‌రెడ్డి సేవలను జెడ్పీ చైర్మన్‌తో పాటు టీచర్లు కొనియాడారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

పుంగనూరు: డప్పు కళాకారులకు పెన్షన్లు మంజూరు చేశారని కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో దళిత నేతలు రాజు, కృష్ణప్ప, చిన్నరాయుడు ఆధ్వర్యంలో డప్పు కళాకారులు సీఎంతోపాటు మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు అగ్రస్థానం కల్పించిన ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు పెంచుపల్లి కృష్ణప్ప, రమణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


సీఎం, మంత్రి, ఎంపీ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న డప్పు కళాకారులు

శబరిమలకు ప్రత్యేక బస్సులు

పుంగనూరు: శబరిమల యాత్రకు వెళ్లే వారికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు పుంగనూరు ఆర్టీసీ డిపో మేనేజర్ సుధాకరయ్య శుక్రవారం తెలిపారు. మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఈ బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పార్కింగ్, పర్మిట్లకు ఎలాంటి చార్జీలు లేకుండా వీటిని నడుపుతున్నామన్నారు. అలాగే ప్రతి బస్సులో ఏడుగురు ప్రయాణికులను ఉచితంగా పంపుతామన్నారు. ఒక బస్సుకు ఇద్దరు డ్రైవర్లను ఏర్పాటు చేశామని, సురక్షిత ప్రయాణానికి తమ సర్వీసులను వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు డిపోలో సంప్రదించాలన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహణపై సమీక్ష

రొంపిచెర్ల: ఈ నెల 9నవ స్థానిక బాలిక ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ ఇబ్రహీంఖాన్ కోరారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఆయన సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల, సంఘమిత్రలతో సమీక్షించారు. శిబిరాన్ని విజయవంతం చేయడంలో వలంటీర్లు క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. ముందుగానే రోగులను గుర్తించి వారికి టోకెన్లు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శులు నాగరాజ, రవి చంద్రబాబు, వీఆర్వో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలపై టెన్షన్ వద్దు

బైరెడ్డిపల్లె: 10వ తరగతి విద్యార్థులు ఎలాంటి టెన్షన్‌కు గురికాకుండా పరీక్షలకు హాజరు కావాలని వ్యక్తిత్వ వికాస శిక్షకుడు కరణం లక్ష్మీ ప్రసాద్ అన్నారు. మానసిక ఒత్తిళ్లను అధిగమించడంపై బైరెడ్డిపల్లెలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం 10 వతరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ, పరీక్షల సమయంలో ప్రశ్నలకు సమాధానాలు రాయడంపై తప్పితే ఆందోళన చెందరాదన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలపై ఇప్పటి నుంచే పునఃశ్చరణ చేయాలన్నారు. ఒక లక్ష్యం నిర్దేశించుకుని దానిని సాధించడానికి ముందుకెళ్లాలన్నారు. ఎంఈఓ సాయిలీల, హెచ్‌ఎంలు విశ్వనాథయ్య, గౌహర్ సుల్తాన్, టీచర్లు పాల్గొన్నారు.

వన్యప్రాణులను కాపాడుకుందాం



పలమనేరు: మాట్లాడుతున్న అటవీశాఖ అధికారులు, సోమల: విద్యార్థులకు బహుమతుల ప్రదానం

పలమనేరు: స్థానిక కౌండిన్య అభయారణ్యంలోని వన్యప్రాణులకు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎఫ్ఆర్వో శివన్న అన్నారు. జాతీయ వన్యప్రాణుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శివన్న మాట్లాడుతూ, స్థానిక అడవుల్లోని ఏనుగులను కాపాడుకొనేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ క్రిష్ణమూర్తి రెడ్డి, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

సోమలలో..

సోమల: అడవులను కాపాడుకుంటూ వన్యప్రాణులను సంరక్షించుకుందామని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రామచంద్రయ్య అన్నారు. అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ అనే అంశంపై శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించి ఎఫ్‌బీఓ మాట్లాడారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం తుంగా నాగరాజ, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.